అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయి..

సోమలరాజు ఫౌండేషన్ 12వ వార్షికోత్సవాలను పురస్కరించుకుని విస్తృత సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న నగరానికి చెందిన శ్రీ మాతా సేవా సమితి అధ్యక్షురాలు డాక్టర్ కుసుమ విజయను ఫౌండేషన్ భారత సేవా రత్న అవార్డు అందజేసి సత్కరించింది. ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సోమలరాజు శివరాజు ఆధ్వర్యంలో శనివారం బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి ఎం.వెంకటస్వామి, జాతీయ కార్యవర్గ సభ్యులు పి.శివనాగేశ్వర్‌రావుగౌడ్, న్యాయవాదులు రామకృష్ణప్ప, హేమలత తదితరుల చేతుల మీదుగా డాక్టర్ కుసుమ విజయ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవార్డులు సమాజం పట్ల తమ బాధ్యతను మరింత పెంచుతాయన్నారు.

– అమీర్‌పేట్, సెప్టెంబర్ 15

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది..

కమలాకర లలిత కళాభారతి, లైనెస్ క్లబ్ ఆఫ్ సంస్కృతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ దేవరాయ తెలుగు భాషా నిలయం ఆడిటోరియంలో ఆదివారం భారతరత్న డాక్టర సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డాక్టర్ వడ్లూరి ఆంజనేయరాజు, భ్రమరాంబిక, శైలజా మిత్ర పాల్గొని ఉపాధ్యాయ వృత్తి ప్రాధాన్యతను కొనియాడారు.

– తెలుగు యూనివర్సిటీ

విఘ్నేశ్వరుడికి విశేష పూజలు

సికింద్రాబాద్,సెప్టెంబర్ 15 : బీఆర్ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ యువ నేత తీగుళ్ల రామేశ్వర్ గౌడ్ ఆదివారం పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సీతాఫల్‌మండి, తార్నాక, అడ్డగుట్ట, బౌద్ధనగర్, మెట్టుగూడ తదితర డివిజన్లలోని వినాయక మండపాలను సందర్శించి వినాయకుడికి పూజలు నిర్వహించారు. రామేశ్వర్ గౌడ్‌తో పాటు ఆయన బృందానికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.

మారేడ్‌పల్లి : మహేంద్రాహిల్స్‌లో గణనాథుడికి పూజలు చేసిన కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ తదితరులు

మారేడ్‌పల్లి : మూడో వార్డు గణపతి మండపంలో ఎంపీ ఈటల రాజేందర్‌ను సత్కరిస్తున్న నాయకులు శ్రీను ముదిరాజ్, బీఎన్ శ్రీనివాస్ తదితరులు

అడ్డగుట్ట : న్యూమెట్టుగూడలో గణనాథుడి పూజలో పాల్గొన్న విఘ్నేశ్వర ఫ్రెండ్స్ అసోషియేషన్ ప్రతినిధులు

సీతాఫల్‌మండిలో...

సీతాఫల్‌మండి టీమ్ యువ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మాజీ కార్పొరేటర్ ఆదం విజయకుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఆర్గనైజర్ సమ్మెట వేంకటేశ్, కిరణ్, మహేశ్, సన్నీ, దుర్గ, బాల, ప్రదీప్, శేఖర్, చింటు, రామ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగుట : ఇందిరానగర్ డీ కాలనీలో గణేశుడి పూజలో పాల్గొన్న చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, ఎస్ఐలు

మేడిబావిలో..

మేడిబావిలో గణేశ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అసోసియేషన్ కమిటీ సభ్యులు నరేశ్, హరికాంత్, చిన్నా, రఘు,కళ్యాణ్, వినయ్, సోను, సాయి పాల్గొన్నారు.

వారాసిగూడలో..

వారాసిగూడలో భజరంగ్ ఎవెన్యూ అపార్ట్‌మెంట్‌లో టీమ్ వైయోస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సాయంత్రం నిమజ్జనానికి ట్యాంక్‌బండ్‌కు తరలించారు. కార్యక్రమంలో మద్దెర్ల సృజన్‌కుమార్, శ్రీకర్,సూర్య, వెంకట్‌రాజ్,మద్దెర్ల సాత్విక్, సోను, వంశీ, అజయ్, పృథ్వీ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్: వారాసిగూడలో వంగల సుధాకర్ ఆధ్వర్యంలో వినాయకుడికి పూజలు చేసిన గంగపుత్ర సంఘం నాయకులు

సికింద్రాబాద్: మేడిబావిలో గణపతి పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఆదం విజయ్‌కుమార్ తదితరులు

అడ్డగుట్ట పరిధిలో..

అడ్డగుట్ట : నార్త్ లాలాగూడ ఇందిరానగర్ డీ కాలనీలో సిద్ధివినాయక యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం లో గణనాథుడికి చిలకలగూడ ఏసీపీ జైపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీని నిర్వాహకులు శ్రీనివాస్‌గౌడ్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎస్ఐలు నాగరాజు, అమర్‌సింగ్, సునీల్, ముఖేశ్‌గౌడ్, చంద్రశేఖర్, నిఖిల్, సాయివంశీ తదతరులు పాల్గొన్నారు

అమీర్‌పేట్ : సోనాబాయమ్మ ఆలయం వద్ద అన్నదానంలో పాల్గొన్న బీజేపీ నాయకులు వెల్లాల రామ్మోహన్ తదితరులు

సికింద్రాబాద్: వారాసిగూడలో పూజల్లో పాల్గొన్న సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ తదితరులు

బన్సీలాల్‌పేట్: బండమైసమ్మనగర్ బస్తీలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించిన గాంధీనగర్ ఇన్స్‌పెక్టర్ డి.రాజును సన్మానించిన నిర్వాహకులు

బొల్లారం: బోయిన్‌పల్లిలోని చిన్నతోకట్ట సొజన్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి పూజల్లో పాల్గొన్న రిటైర్డ్ ఐపీఎస్ అధికారి తేజ్‌దీప్ కౌర్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు

బొల్లారం: బోయిన్‌పల్లిలో గణనాథుడికి పూజలు చేసిన బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

అడ్డగుట్ట : మెట్టుగూడలో గణేశుడి పూజలో పాల్గొన్న కార్పొరేటర్ రాసూరి సునీత తదితరులు

యోధుల పోరాటాలతోనే తెలంగాణ విమోచన

- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్
- పరేడ్ గ్రౌండ్స్‌లో ఫొటో ప్రదర్శన ప్రారంభం

ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, సెప్టెంబర్ 15 : తెలంగాణ విమోచనకు ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. విమోచన పోరాటాన్ని భావితరాలకు తెలిసేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వానికి సూచించారు. కేంద్ర ప్రసార, సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎంతోమంది తెలంగాణ యోధులు రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు. రజాకార్ల పాలనకు పరాకాష్టగా గుండ్రంపల్లి, పరకాల, బైరన్‌పల్లి ఉదంతాలు చరిత్రలో నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 50ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విమోచన దినోత్సవం కోసం ఎందుకు మాట్లాడలేదని ఆయన ప్రశ్నించారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గత మూడేళ్లుగా అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. 17న జరిగే విమోచన దినోత్సవానికి కేంద్రమంత్రులు హాజరవుతారని పేర్కొన్నారు. ఫొటో ప్రదర్శన మంగళవారం వరకు కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, బీజేపీ నాయకులు రామచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి వినతి పత్రం అందజేస్తున్న కమిటీ సభ్యులు

లష్కర్ జిల్లా ఏర్పాటుకు వినతి

సికింద్రాబాద్ : లష్కర్ జిల్లా ఏర్పాటుకు తన మద్దతు ఉంటుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఆదివారం లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సమితి ప్రధాన కార్యదర్శి బాలరాజ్ యాదవ్, శైలేందర్,కృష్ణ ముదిరాజ్,శ్రీకాంత్ రెడ్డి, అజిజ్, అశోక్ చారి, హరి చారి, సునీల్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ఆదరణ ఉన్న రంగాలనే ఎంచుకోవాలి

ఘట్‌కేసర్,సెప్టెంబర్15: సాంకేతికంగా ఆదరణ ఉన్న రంగాలను ఎంచుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని ఏఐఎన్‌టీ వైస్‌ప్రెసిడెంట్ శ్రీధర్‌రావ్ సిద్ధు అన్నారు.పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లోని శ్రీనిధి ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆదివారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీధర్‌రావ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ప్రమాణ స్వీకారాణానికి తరలిన నాయకులు

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 15: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్ ఆదివారం గాంధీభవన్‌లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి తరలివెళ్లారు. వారిలో కాంగ్రెస్ నాయకులు సి. సంతోష్‌యాదవ్, రవీందర్, బాబురావు, ఆర్. వేంకటేశ్వర్లు, రవి, బల్వంతరెడ్డి తదితరులు ఉన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారాణానికి తరలిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్, కాంగ్రెస్ నాయకులు

కన్నులపండువగా వినాయకుడి ఊరేగింపు

సికింద్రాబాద్ సెకండ్ బజార్‌లో గణనాథుడి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఊరేగిస్తున్న భక్తులు

పూజలందుకోవయ్యా.. బొజ్జ గణపయ్య

సికింద్రాబాద్: ఇందిరానగర్ కాలనీలో వినాయకుడి పూజల్లో బీజేపీ నాయకులు రవిప్రసాద్‌గౌడ్, సాయిప్రసాద్‌గౌడ్ తదితరులు

సికింద్రాబాద్: వారాసిగూడలో భజరంగ్ ఏవెన్యూ అపార్ట్‌మెంట్‌లో పూజల్లో పాల్గొన్న వారిసిగూడ ఇన్స్‌పెక్టర్ సైదులు

ఘనంగా వినాయక నిమజ్జనం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 15: సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్ కాలనీలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణపతిని ఆదివారం నిమజ్జనం చేశారు. బీజేపీ నాయకులు మేకల కీర్తిహర్ష కిరణ్ ఆధ్వర్యంలో కొలువుదీరిన మట్టి వినాయకుడిని పార్టీ వాహనంలో ఊరేగించారు. అనంతరం నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మేకల సుజాత, నాయకులు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

మధురానగర్ కాలనీలోని బీజేపీ కార్యాలయం నుంచి వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న పార్టీ నాయకులు

బుక్ ఫెయిర్‌కు సాయం అందించాలి

చిక్కడపల్లి,సెప్టెంబర్15: హైదరాబాద్ బుక్ ఫెయిర్‌కు సహాయ సహకారాలు అందించాలని హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షుడు కవి యాకుబ్, ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు, కోశాధికారి పి.నారాయణ రెడ్డి, సభ్యులు కుమార్, కృష్ణారెడ్డిలు ఆదివారం తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిసెంబర్‌లో జరిగే హైదరాబాద్ బుక్ ఫెయిర్, అదేవిధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.

ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో భజనలు

భక్తిభజన సంకీర్తన ప్రచార పరిషత్ అధ్యక్షులు జె.ఎస్వీ శివప్రసాద్ ఆధ్వర్యంలో నగరంలోని సైదాబాద్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక భజన కార్యక్రమం నిర్వహించారు. జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు అభినవోద్దండ శ్రీ విద్యాశంకర భారతీ మహాస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని అనుగ్రహభాషణము చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి తదితరులు పాల్గొన్నారు.

– తెలుగు యూనివర్సిటీ

లంగర్‌హౌస్‌లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

హరిదాస్, లక్ష్మీనగర్, కాళిదాస్‌పురా, ప్రశాంత్‌నగర్ ప్రాంతాల్లో ఆదివారంరాత్రి గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యంలో లంగర్‌హౌస్ ఇన్‌స్పెక్టర్ రఘుకుమార్ నేతృత్వంలో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.

– మెహిదీపట్నం సెప్టెంబర్ 15

ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలు అమూల్యమైనవి..

- ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వీఎం రెడ్డి
- నిధులు లేక ఎన్‌సీసీ శిక్షణ భారంగా మారిందని ఆవేదన
- వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఎన్‌సీసీ క్యాడెట్లకు జ్ఞాపికల అందజేత

కంటోన్మెంట్, సెప్టెంబర్ 15 : ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలు అమూల్యమైనవని ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వీఎం రెడ్డి అన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో ఎన్‌సీసీ క్యాడెట్ల శిక్షణపై భారం పడుతున్నదని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీలో ఈ నెల 2 నుంచి 13 వరకు జరిగిన తల్‌సైనిక్ క్యాంపులో వివిధ పోటీల్లో ప్రతిభ కనబరచి మొదటి స్థానం, ఓవరాల్ చాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచి, గోల్డ్, సిల్వర్, బ్రౌంజ్ మెడల్స్ సాధించిన ఎన్‌సీసీ క్యాడెట్లను ఆదివారం కంటోన్మెంట్‌లోని ఎన్‌సీసీ డైరెక్టరేట్ కార్యాలయంలో వీఎం రెడ్డి సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ.. గత మూడేళ్లుగా ఎన్‌సీసీకి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా 25 శాతం రావాల్సిన శిక్షణ, రిఫ్రెషప్ ఫండ్ తదితర నిధులు విడుదల కాకపోవడంతో క్యాడెట్ల శిక్షణపై భారం పడుతున్నదన్నారు. ఈ విషయాన్ని ఇటీవల తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ వాణిప్రసాద్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

పోటీల్లో క్యాడెట్ల ప్రతిభ

గత రెండేళ్లుగా తల్‌సైనిక్ క్యాంపులో నవ్ సైనిక్, వాయ్‌సేన క్యాంపుల్లో ద్వితీయ స్థానం, షూటింగ్‌లో తెలంగాణ, ఆంధ్ర క్యాడెట్లు మొదటి స్థానం సాధించినట్లు వీఎం రెడ్డి తెలిపారు. మొత్తం 91 మంది క్యాడెట్లు పోటీల్లో పాల్గొనగా 28 మెడల్స్‌లో పది బంగారు, 9 రజత, 9 కాంస్య పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. హెల్త్ అండ్ హైజినింగ్ పోటీల్లో బాలికలు మొదటి స్థానం, మ్యాప్ రీడింగ్‌లో బాలురు మొదటి స్థానం సాధించారని అన్నారు. వేతనాలు లేకుండా ఎన్‌సీసీ క్యాడెట్లు సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొంటారని ఇటీవల ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ వరద ముంపు ప్రాంతాల్లో క్యాడెట్లు సేవలందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, క్యాడెట్లు పాల్గొన్నారు.

మెడల్స్, ట్రోఫీ సాధించిన క్యాడెట్లతో ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వీఎం రెడ్డి

టీసాక్స్‌ను ప్రభుత్వంలో విలీనం చేయాలి

- ఐఎన్‌టీయూసీ నాయకులు
- ఘనంగా ఎయిడ్స్ కంట్రోల్ ఉద్యోగుల యూనియన్ వార్షికోత్సవాలు

బన్సీలాల్‌పేట్, సెప్టెంబర్ 15 : రాష్ట్ర ఎయిడ్స్ కంటోల్ ఉద్యోగుల యూనియన్ 15వ వార్షికోత్సవాలు ఆదివారం సికింద్రాబాద్ గాంధీ వైద్య కళాశాల ఆలుమ్ని హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి.సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎయిడ్స్ నియంత్రణలో 20 ఏండ్ల పాటు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసిన 67 మంది ఇటీవల రెగ్యులర్ కావడానికి ఐఎన్‌టీయూసీ కృషి చేసిందన్నారు. త్వరలో సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరతామని న్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్. సుజిత్ గాంధీ మాట్లాడుతూ.. ప్రమాదకరమైన ఎయిడ్స్ వ్యాపించకుండా చేస్తున్న టీసాక్స్‌ను ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం కూడా అంగీకారం తెలిపిందని అన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు లైంగిక విద్యపై అవగాహన కల్పించాలన్నారు. మంచి, చెడుల విచక్షణను వివరిస్తే ఎయిడ్స్‌ను నియంత్రించగలమని ఆయన పేర్కొన్నారు.

వార్షికోత్సవాల్లో కనీస వేతనాల బోర్డు రాష్ట్ర చైర్మన్ జనక్ ప్రసాద్, ఐఎన్‌టీయూసీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.సత్యదీప్‌రెడ్డి, పబ్లిక్ హెల్త్, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఎయిడ్స్ కంటోల్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు ఆర్‌డీ చంద్రశేఖర్, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఎయిడ్స్ కంట్రోల్ ఉద్యోగుల యూనియన్ వార్షికోత్సవంలో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, సుజిత్‌గాంధీ తదితరులు

పురస్కారాలు ప్రదానం

జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణ ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అనుపోజు జయశ్రీ స్మారక చిత్రకళా పురస్కారాల కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీనటుడు మురళీమోహన్ విచ్చేసి చిత్రకారులు ఉదయ్‌కమార్ మార్లపూడి పాలకొల్లు, స్పందన వాసిరెడ్డికి అనుపోజు జయశ్రీ స్మారక చిత్రకళా పురస్కారం ప్రదానం చేశారు.

– రవీంద్రభారతి, సెప్టెంబర్ 15

న్యూరాలజీ విద్యార్థికి బంగారు పతకం

గాంధీ వైద్య కళాశాల న్యూరాలజీ(డీఎం)సూపర్ స్పెషాలిటీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి బి.దినేశ్‌కుమార్‌కు గాంధీ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కస్టమ్స్ అండ్ ఎక్సైజ్ ఉప కమిషనర్ డాక్టర్ దొంతి బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

– కాచిగూడ,సెప్టెంబర్ 15

సైంటిఫిక్ టెంపర్‌ను అలవాటు చేసుకోవాలి

కాప్రా, సెప్టెంబర్ 15: ఎదుగుతున్న భారతదేశంలో ప్రతి ఒక్కరూ సైంటిఫిక్ టెంపర్ అలవాటు చేసుకోవాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం అన్నారు. ఏఎస్‌రావునగర్ అణుపురం కమ్యూనిటీహాల్‌లో జనవిజ్ఞానవేదిక 5వ రాష్ట్ర మహాసభల ముగింపు సమావేశాలకు సీనియర్ ఐఏఎస్ అధికారి, విద్యాశాఖ ప్రిన్స్‌పాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, ప్రొఫెసర్ కే.నాగేశ్వర్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ పాజిటివ్‌ను పాజిటివ్‌గా నెగిటివ్‌ను నెగిటివ్‌గా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. సైంటిఫిక్ బేస్‌తో సమాజంలో పెరుగుతున్న ఆకృత్యాలను ప్రశ్నించాలన్నారు. ప్రొఫెసర్ కే.నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ సైన్స్, రిలీజియన్స్ వేర్వేరు మార్గాల్లో ప్రయాణిస్తాయని, ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడం, విశ్వాసాలను కలిగించడం జేవీవీ పని అని అన్నారు. ఈ మహాసభల సందర్భంగా ప్రతినిధులందరి సమక్షంలో ఎనిమిది తీర్మానాలను ఆమోదించారు. జనవిజ్ఞానవేదిక నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జేవీవీ నూతన కమిటీ

జనవిజ్ఞానవేదిక తెలంగాణ రాష్ట్ర నూతన కమిటీ అధ్యక్షులుగా చెలిమెల రాజేశ్వర్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ప్రొఫెసర్ కే.లక్ష్మారెడ్డి, ప్రొఫెసర్ బి.ఎన్.రెడ్డి, ఎస్.జితేందర్, అలవాల నాగేశ్వర్‌రావు, ఆర్.వెంకటేశ్వరరావు, రావుల వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా రాజా, కార్యదర్శులను, కోశాధికారిని, మరో 11 మంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.